# 167. (342)

## “ఇదిగో పెండ్లికుమారుడు, వచ్చుచున్నాడు” మత్తయి 25:6

పల్లవి: చూడుము నీవు మేలుకొనుము యేసు వచ్చుచున్నాడు
అంధకార రాజ్యమున కా రాజు మహిమతో వచ్చును

1. హృదయ ద్వారమును తెరువు యేసు తట్టుచున్నాడు
నేడే నిన్ను పిలుచుచుండె ఆలస్యము చేయకుము ||చూడుము||

2. నేడే వినుము సువార్తను పొందు గొప్ప రక్షణ
రాదు తరుణము లేదు మరల–మరణము నిన్ను కొనిపోవున్

3. విడువుము అంధకార త్రోవ విడువుము నీ చెడు జీవితము
నేడే యేసును విశ్వసించి – నడువ నాయత్తపడుము ||చూడుము||

4. పాపడాగులనేకములు అపాయ మతి నీచములు
పాపములేని యేసు రక్తము – పాపములన్ని కడుగును ||చూడము||

5. కల్వరి సిలువపై చూడుమా జీవమైన రక్షకుని
నీవు పొందుము నిత్యజీవము – లేచిపాడుము హల్లెలూయ